మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు : సీపీ

సుబేదారి, ఏప్రిల్ 12 : మద్యం తాగి వాహనాలు పడిపితే చర్యలు తీసుకుంటామని వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, నిత్యం లా ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. నెల వ్యవధిలో కమిషనరేట్ పరిధిలో 3,029 కేసులు నమోదు కాగా, 53మందికి జైలు శిక్ష విధించామని, రూ.15.72లక్షల జరిమానా విధించామని సీపీ పేర్కొన్నారు.

ఫిట్స్‌తో కాల్వలో పడి యువకుడి మృతి

ఆత్మకూరు, ఏప్రిల్ 12 : మండల కేంద్రానికి చెందిన తంగల్లపల్లి చరణ్ (25) ఫిట్స్ వ్యాధితో శనివారం మృతి చెందినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ములుగులోని ఘనపురంకు చెందిన చరణ్ 10 సంవత్సరాలుగా ఆత్మకూరులో ఉంటున్న అక్క శృతి ఇంట్లో నివసిస్తున్నాడు. శనివారం కమ్మరి కాల్వ వద్ద ఉండగా, ఒక్కసారి ఫిట్స్ వచ్చి మోరీలో పడి మృతి చెందాడు. అతడి బావ పొదిల రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

దాడి చేసిన వారిపై కేసు

కమలాపూర్, ఏప్రిల్ 12 : మండలంలోని భీంపల్లికి చెందిన పిట్టల అనిల్ కుమార్, సుల్లూరి కుమారస్వామిపై దాడికి పాల్పడిన బచ్చల సిద్ధు, బచ్చల బన్నీ, వెంగళ విజయ్‌తో పాటు మరో ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరభద్రరావు శనివారం తెలిపారు. అనిల్ కుమార్, కుమారస్వామి బస్టాండ్ వద్ద ఉండగా సిద్ధు, బన్నీ, విజయ్ స్నేహితులతో కలిసి కొట్టారని, చంపుతామని బెదిరించినట్లు చెప్పారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

మర్కజీలో 'ఏఐ' ట్రైనింగ్ ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 12 : హనుమకొండలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మర్కజీలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ ట్రైనింగ్‌ను స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం జీవీ రామారావు ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఏఐ ఇన్‌చార్జి మహేందర్, టీచర్ శ్రీవాసు, కంప్యూటర్ ఇన్‌చార్జి రాజిరెడ్డి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఎల్కతుర్తి, ఏప్రిల్ 12 : ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలోని కేశవాపూర్, దామెర, దండేపల్లి గ్రామాల్లో అధికారులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఏ గ్రేడ్ రూ.2,320, కామన్‌కు రూ. 2,300గా ధర నిర్ణయించిందని చెప్పారు. ఏపీఎం రవీందర్, అశోక్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నాక్లయింటు అయిన పంచారి శ్రీనివాస్, తండ్రి: కనకయ్య, ఈ దిగువ చూపబడిన షెడ్యూలు దాఖలు గల ఆస్తికి సంబంధించిన లింకు దస్తావేజులు అనగా రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెం. 146/1992, తేది. 13-01-1992 అమ్మినవారు పొట్టబత్తిని వసంత తరపున జి.పి.ఏ. ఏజెంట్‌గా బొమ్మినేని తిరుపతిరెడ్డి, కొన్నవారు గుల్లపెల్లి కుమారస్వామి మరియు రిజిస్టర్ జి.పి.ఏ. దస్తావేజు నెం. 387/1994, తేది. 14-09-1994 అమ్మినవారు, గుల్లపెల్లి కుమారస్వామి కొన్నవారు బొమ్మినేని తిరుపతిరెడ్డి, ఇట్టి దస్తావేజులు పోయినవని తెపినారు. కావున ఇట్టి లావాదేవీలపై ఎవరికైన అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలోగా ఈ దిగువ అడ్రస్‌కు తెలియజేయగలరు. లేని యెడల ఎటువంటి అభ్యంతరములు లేవని విశ్వసించబడును.

ఆస్తి షెడ్యూలు : వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం, గొర్రెకుంట గ్రామంలోని గ్రామ పంచాయతీ గొర్రెకుంటలోని ప్లాట్ నెం. 21 (పార్ట్), సర్వే నెం. 539/Aలోని భాశీస్థలము 120.00 చ.గ.లు గల నివేశన స్థలమునకు హద్దులు : తూర్పు: 18 ఫీట్ల రోడ్డు, పడమర: రామచంద్రం గారి స్థలము, ఉత్తరం: టి. రవీందర్ గారి ప్లాటు నెం. 21 (పార్టు), దక్షిణం: ప్లాటునెం. 22.

సం/- **B.B. Prasad** B.A., LL.B.,
1-7-840/206, Lahari Bharati
Apartment, Hunter Road, Hanumakonda.
Cell: 9849558583

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT: HUZURABAD
O.S.No. 12 of 2023

Between:-
Devunuri Ravinder ...plaintiff
And
Pilli Laxman @ Laxmankumar ...defendant

To,
Pilli Laxman @ Laxmankumar, S/o. Rajaiah, aged about 45 years, Occ: business, R/o. Manikyapur village, Bheemadevarapalli Mandal, Hanumakonda District.

WHERE AS the above named plaintiff has instituted a suit against you for recovery of money, Your are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit, or who shall be accompanied by some person, able to answer all such question, **on 01-05-2025 at 10-30 Hrs,** to answer the Claim, and you are here by directed to produce in that day all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence.

Given as per the orders in I.A No. 54 of 2025 in O.S.No. 12 of 2023 this summons has been issued to the Defendant

By order of the Hon'ble Court
Sd/- **Kankanala Amarender Reddy,** Advocate
Huzurabad, Cell: 94417 00956.

మడికొండ : మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



వేలేరు : రజతోత్సవ మహాసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

గులాబీ పండుగను విజయవంతం చేద్దాం

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- మడికొండలో గ్రేటర్ 46, 64 డివిజన్ల ముఖ్య కార్యకర్తలతో సమావేశం

మడికొండ, ఏప్రిల్ 12 : ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ గులాబీ పండుగను విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. జన సమీకరణ కోసం మడికొండలో గ్రేటర్ 46, 64వ డివిజన్ల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన హాజరై రజతోత్సవ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పార్టీ బలోపేతం కోసం మనం పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదని, నాడు సీఎంగా కేసీఆర్ చేసిన పనులే మనకు శ్రీరామరక్ష అన్నారు. భూముల రేట్లు పెంచి మనలను అభివృద్ధి చేసింది కేసీఆర్ అయితే, భూముల రేట్లు మొత్తం పడిపోయేలా చేసి నాశనం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతును రాజు చేస్తే రేవంత్‌రెడ్డి సర్కారు ఆ రైతు వెన్నుముక విరిసిందన్నారు. నాడు ఎన్టీఆర్ ప్రజల సంక్షేమం కోసం పథకాలు పెడితే వాటి కొనసాగింపుగా రైతుల కోసం సాగు నీరు, కరెంటు, రైతు బంధు, రైతు భీమా ఇచ్చిన గొప్ప నాయకుడు మన కేసీఆర్ మాత్రమే అన్నారు. తండాలను పంచాయతీలు చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. ఈ ప్రభుత్వం కనీసం ఆ గ్రామపంచాయతీ బిల్లులు చెల్లించడానికి కూడా ముందుకు రావడం లేదని విమర్శించారు. రైతుబంధు ఎగ్గొట్టిన మోసపూరిత ప్రభుత్వాన్ని నిలదీయాలని, రైతులకు మనం అండగా నిలిచి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవాల రాధికరెడ్డి, నాయకులు అల్లం శ్రీనివాసరావు, పోలెపల్లి రామ్మూర్తి, రాంగోపాల్ రావు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేస్తాం

వేలేరు : కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని అడ్డంకులు సృష్టించినా బీఆర్ఎస్ రజతోత్సవ సభను నిర్వహించి తీరుతామని మాజీ ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. శనివారం వేలేరులో రజతోత్సవ మహా సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రతి వ్యక్తికి, ప్రతి పార్టీకి సభలు పెట్టుకునే హక్కు ఉన్నదన్నారు. ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేసి, అమలు కానీ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. లగచర్లలోని భూములను రూ.10వేల కోట్లకు అమ్మి డబ్బులను రాహుల్ గాంధీకి ఇచ్చి సీఎం రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఐరన్ లెగ్ అని, దేవాదుల మోటర్లు రెండు సార్లు ఆన్ చేస్తే ఆగిపోయాయని ఎద్దేవా చేశారు. దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా రైతులకు నీళ్లు అందించడంలో కాంగ్రెస్ విఫలం అయిందన్నారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి ఇట్టబోయిన భూపతిరాజ్, మాజీ మండలాధ్యక్షుడు నర్సింహారావు, మాజీ వైస్ ఎంపీపీ సంపత్, మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మాధవరెడ్డి, మండల అధికార ప్రతినిధి మారబోయిన రాజు, ఎస్సీ సెల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కొయ్యడ మహేందర్, మండల యూత్ అధ్యక్షుడు సురేశ్, ఇట్టబోయిన సంపత్, సూత్రపు సంపత్, పొలు తిరుపతి, బత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అడ్డంకులు సృష్టించినా సభను సక్సెస్ చేస్తాం

- కేసీఆర్‌తో గులాబీ శ్రేణులది పేగుబంధం
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- స్వచ్ఛందంగా వచ్చేందుకు సిద్ధమవుతున్న ప్రజలు
- బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం

సమావేశంలో మాట్లాడుతున్న దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ, ఏప్రిల్ 12 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేస్తామని ఆ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ స్పష్టం చేశారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శ్రేణులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ డివిజన్ల అధ్యక్షులు పలు సూచనలు చేశారు. అనంతరం దాస్యం మాట్లాడుతూ కేసీఆర్‌తో గులాబీ శ్రేణులది పేగు బంధమని.. తెలంగాణ అనుబంధమని అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ రానున్న రోజుల్లో మంచి అవకాశాలు వస్తాయన్నారు. రాష్ట్ర బంగారు భవిష్యత్‌కు కేసీఆర్ శ్రీరామరక్ష అన్నారు. స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా 25 ఏండ్ల క్రితం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించారన్నారు. సబ్బండ వర్గాలు, కోట్ల గొంతులను ఏకం చేసి రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే సభకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. సభకు స్వచ్ఛందంగా వచ్చేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని వినయ్‌భాస్కర్ తెలిపారు. సమావేశంలో కుడా మాజీ చైర్మెన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు చెన్నం మధు, బొంగు అశోక్‌యాదవ్, జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్, వరంగల్ పశ్చిమ నియోజక వర్గ కో ఆర్డినేటర్ పులి రజనీకాంత్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్, నాయకులు జానకీరాములు, మిట్టపల్లి రమేశ్, వీరేందర్, పెరుకారి శ్రీధర్, రవీందర్‌రావు, రెంటాల కేశవరెడ్డి పాల్గొన్నారు.

కూచిపూడిలో హరితకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్

హనుమకొండ, ఏప్రిల్ 12 : కూచిపూడి నృత్య ప్రదర్శనలో హనుమకొండలోని గౌతమ్ నగర్ కాలనీకి చెందిన గుంటోజు హరిత గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ప్రపంచ అతి పెద్ద కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఆమె పాల్గొన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 4,218 మంది నృత్య కళాకారులు పాల్గొన్నారు. హరిత కూచిపూడి నృత్య కళాక్షేత్రాన్ని హనుమకొండలో ఏర్పాటు చేసి ఎందరినో కళాకారులుగా తీర్చిదిద్దారు.

ఎంపీ కావ్యకు వినతిపత్రం అందజేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు

కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 12 : రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 1,270 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని శనివారం వరంగల్ ఎంపీ కడియం కావ్యకు తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఉద్యోగ భద్రతతో కూడిన యూజీసీ ఏడో వేతన ఒప్పందం ప్రకారం బేసిక్ ప్లస్ డీఏ ప్లస్ హెచ్ఆర్ఏ ప్లస్ 3 శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని, ఆ తర్వాతే నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ.. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌కుమార్ లోధ్, జేఏసీ నాయకులు సాధు రాజేశ్, నాగయ్య, సంగీత్ కుమార్, లక్ష్మిరెడ్డి, లింగయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సంఘం అధ్యక్షుడు ఆసనాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

యూజీ, పీజీ అడ్మిషన్లలో మాత్రమే యూజీసీ మార్గదర్శకాలు అమలు చేయాలి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 12 : యూజీ, పీజీ అడ్మిషన్లలో మాత్రమే యూజీసీ మార్గదర్శకాలను అమలు చేయాలని ఆల్ తెలంగాణ స్టూడెంట్స్ కోరారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. నవంబర్‌లో విశ్వవిద్యాలయాల నిధుల సంఘం(యూజీసీ) దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని విశ్వవిద్యాలయాలకు యూజీ, పీజీ అడ్మిషన్ల అర్హతలకు సంబంధించి మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ అమలు చేయడం లేదన్నారు. ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హత కల్గిన విద్యార్థులు ఏ డిగ్రీ కోర్సులోనైనా చేరవచ్చే అవకాశం ఉందని, అందుకు జాతీయ లేదా యూనివర్సిటీ స్థాయి ప్రవేశ పరీక్ష నిర్వహించాలని పేర్కొన్నట్లు వారు చెప్పారు. సాయికిరణ్, శ్రీకాంత్, వికాస్, నవ్య, ఆదిత్య పాల్గొన్నారు.

స్విమ్మింగ్‌పూల్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, గ్రేటర్ కమిషనర్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 12 : అభివృద్ధి పనులకు ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కలెక్టర్ ప్రావీణ్య, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా యువజన, క్రీడల అధికారి గుగులోత్ అశోక్‌కుమార్‌తో కలిసి రూ.2కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.41 లక్షలతో స్విమ్మింగ్‌పూల్ పునరుద్ధరణ పనులు, రూ.68 లక్షలతో ఇండోర్ స్టేడియం, రూ.34 లక్షలతో జిమ్నాస్టిక్స్, రూ.కోటితో జేఎన్ఎస్‌లోని సింథటిక్ ట్రాక్ సైడ్‌లో వార్మప్ ట్రాక్ నిర్మించనున్నారు. టీబీఏ అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వరద రాజేశ్వర్‌రావు, మాజీ కార్పొరేటర్ మంచాల స్వామి చరణ్, బిన్ని లక్ష్మణ్, కోచ్‌లు నవీన్, బొడ్డు విష్ణువర్ధన్, రమేశ్, శ్రీనివాస్, శ్రీమాన్ పాల్గొన్నారు.

ప్రసాద్ ఆలోచన విధానం ఆదర్శనీయం

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 12: రచయిత కేఎస్ఆర్‌జీ ప్రసాద్ ఆలోచన విధానం ఆదర్శనీయమని కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ అన్నారు. హనుమకొండ ఎక్సైజ్ కాలనీలోని ఆయన స్వగృహంలో మిత్ర మండలి, రుద్రమ సాహిత్య సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో 'కేసీర్‌జీ ప్రసాద్ జీవిత, కృషి-వర్తమాన ప్రాసంగికత' గ్రంథాన్ని శనివారం ఆవిష్కరించారు. రుద్రమ సాహిత్య సామాజిక అధ్యయన వేదిక అధ్యక్షురాలు అనిశెట్టి రజిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన వక్త మెట్టు రవీందర్, ప్రసాద్ కుమారుడు డాక్టర్ సతీశ్‌చంద్ర, మిత్ర మండలి కన్వీనర్ వీఆర్ విద్యార్థి, తెరసం అధ్యక్షుడు పొట్లపల్లి శ్రీనివాసరావు, సాహితీవేత్తలు నాగిళ్ల రామశాస్త్రి, పీ చందు, బిల్ల మహేందర్, చందనాల సుమిత్రాదేవి, డీ శశికిరణ్, శ్యామల, అంజనీదేవి, సింగరాజు రమాదేవి, విద్యాదేవి పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న టీచర్లు, విద్యార్థులు

సన్‌షైన్ ప్లే స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 12 : హనుమకొండ భవానీ నగర్ సన్‌షైన్ ప్లే స్కూల్‌లో కేజీ చిల్డ్రన్ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ నరేగుప్తా చిన్నారులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ తీపిగుర్తులుగా ఉండిపోతాయని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో టీచర్లు సునీత, శ్రీలేఖ శిల్పా, రమ్య, మాధవి, విశాల, నవ్య, లిఖిత పాల్గొన్నారు.

సీడబ్ల్యూఎస్ఎన్‌లో సేవల పరిశీలన

ఐనవోలు, ఏప్రిల్ 12 : ప్రత్యేక అవసరాలు గల పిల్లల(సీడబ్ల్యూఎస్ఎన్)కు అందుతున్న సేవలను జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష సమ్మిళిత విద్య జిల్లా సమన్వయ కర్త బద్దం సుదర్శన్‌రెడ్డి ఎంఈవో పులి ఆనందంతో కలిసి శనివారం పరిశీలించారు. ఇటీవల ఇచ్చిన టీఎల్ఎం కిట్స్ ద్వారా విద్యార్థులు సాధిస్తున్న కనీస విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. వారి వెంట భవన్ ఉన్నారు.

రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలి

శాయంపేట, ఏప్రిల్ 12 : రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువును పొడిగించాలని బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 14తో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు ముగుస్తున్నదని, సర్వర్ డౌన్ కావడంతో అనేక మంది ఆన్‌లైన్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారని, ఈ నెలాఖరు గడువు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలి

శాంయపేట, ఏప్రిల్ 12 : మామునూరులో ఏర్పాటు చేయబోతున్న విమానాశ్రయానికి తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోటు రాజ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య ప్రధాన పాత్ర వహించారన్నారు.

కిట్స్‌లో జయంతి వేడుకలు

హసన్‌పర్తి, ఏప్రిల్ 12 : ఎర్రగట్టు గుట్ట శివారులోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంస జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అడ్వకేట్ సౌమిత్రి లక్ష్మణాచార్య హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. యువత సన్మార్గంలో పయనించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌పీ రమణ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు

గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌కు ఉత్తమ అవార్డు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 12 : తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుంచి ఉత్తమ ప్రెస్‌క్లబ్‌గా గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఎన్నిక కాగా, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకట రమణ చేతుల మీదుగా అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్య అవార్డు అందుకున్నారు. ఇది తమ బాధ్యతను పెంచిందని, మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి, యూనియన్ నేతలు, సీనియర్ పాత్రికేయుల సూచనలతో ముందుకెళ్తున్నామని వారు తెలిపారు.

అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి

కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, ఏప్రిల్ 12 : అంబేద్కర్ 134వ జయంతిని ఈ నెల 14న జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ప్రావీణ్య పిలుపునిచ్చారు. శనివారం కలెక్టర్‌లో జయంతి సభ వాల్‌పోస్టర్ల కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ అంకేశ్వరపు రాంచందర్ రావు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, చుంచు రాజేందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు, కమిటీ వైస్ చైర్మన్ గద్దల సుకుమార్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు, కమిటీ వైస్ చైర్మన్ బండారి సురేందర్ మాట్లాడుతూ.. హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి ఉదయం 8:30 గంటలకు పూలమాల అలంకరణ నిర్వహించి, అంబేద్కర్ భవన్‌లో 9 గంటలకు జయంతి సభ నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీ శ్రీలత, అనిల్ పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డు తొలగింపునకు ఉద్యమం

మడికొండ, ఏప్రిల్ 12 : డంపింగ్ యార్డు తొలగింపునకు ఐక్య ఉద్యమం చేపడుతామని ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి తెలిపారు. కాజీపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డంపింగ్‌యార్డు సమస్యకు తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. అప్పటి వరకూ ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ప్రజలు పరిశుభ్ర వాతావరణంలో బతికే హక్కును పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో బొల్లికొండ వినోద్, తౌటిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, మహేందర్, కుమారస్వామి పాల్గొన్నారు.

పూలే దంపతుల విగ్రహావిష్కరణ

విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న మేధావులు

ఆత్మకూరు, ఏప్రిల్ 12 : సమాజంలో అన్ని వర్గాల సమానత్వం కోసం పోరాడిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రీబాయి పూలే అని ప్రొఫెసర్ కంచ అయిలయ్య అన్నారు. శనివారం నీరుకుళ్లలో పూలే దంపతుల విగ్రహాలను కంచ అయిలయ్య, అరుణోదయ కన్వీనర్ విమలక్క, సింగు చంద్రకళ ఆవిష్కరించారు. ప్రొఫెసర్ దేవేందర్, పూలే కన్వీనర్ రాజమౌళి, నిర్వాహకులు మేడ ప్రవీణ్, వంగేటి సత్యం పాల్గొన్నారు.

భారీ వాహనాలు రాకుండా చర్యలు

మడికొండ, ఏప్రిల్ 12 : మడికొండ మీదుగా ధర్మసాగర్ వెళ్లే భారీ వాహనాలను నియంత్రించేందుకు ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ కమాన్ ఏర్పాటు చేశారు. మడికొండ చౌరస్తాతో పాటు శివారులో రెండు చోట్ల కమాన్లను ఏర్పాటు చేయించారు. గతంలో భారీ వాహనాల రాకపోకలతో జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు మృతి చెందగా, ప్రజలు ఎమ్మెల్యే, పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఐదు నెలల కిందట ఏర్పాటు చేసిన కమాన్ విరిగిపోగా, ఇప్పుడు కొత్త కమాన్‌ను నిర్మించారు.

మహిళా సంఘాలకు రూ.1.59కోట్ల వడ్డీలేని రుణాలు

శాయంపేట, ఏప్రిల్ 12 : శాయంపేటలోని రైతు వేదికలో శనివారం సురేఖ మండల సమాఖ్య పర